KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 161 | ఆదివారం 11 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-





## పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు : అసదుద్దీన్ ఒవైసీ

అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు అని హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు అని ఆయన గుర్తు చేశారు. జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి అని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. యుద్ధం జరిగితే.. భారతదేశంలోని ముస్లింలు దేశం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటారని ఇటీవల ఓవైసీ కామెంట్స్ చేశారు.




## భారత సైన్యం పోరాటం అద్భుతం హరీశ్‌రావు

పాకిస్తాన్‌లోని ఉగ్రవాద గూళ్లను నిలువరించేందుకు భారత సైన్యం చూపిన ధైర్యసాహసాలు ప్రశంసనీయం అని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదులు పహల్గాంలో చేసిన దాడి తీవ్ర విచారం కలిగించిందని పేర్కొన్నారు.

# పాక్ వంకర బుద్ధి



- కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం: కాల్పుల విరమణ ఒప్పందం
- సరిహద్దు నగరాల్లో డ్రోన్ దాడులు, బ్లాక్ అవుట్
- ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ద్వారా డ్రోన్ల ధ్వంసం
- బ్లాక్ అవుట్: సరిహద్దు నగరాల్లో చీకటి వ్యూహం
- శ్రీనగర్ లో పేలుళ్ల శబ్దాలు
- పాక్ మళ్లీ తన అసలు స్వరూపాన్ని చూపించింది

కాల్పుల విరమించుకున్నట్లు భారత్-పాక్ ప్రకటించి పట్టుమని నాలుగు గంటలు గడిచాయో..లేదో.. సరిహద్దుల్లో మళ్లీ కాల్పుల మోత ప్రారంభమైంది. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్.. భారత్‌పై దాడులకు తెగబడింది. ఎల్‌వోసీలో మళ్లీ కాల్పుల మోత వినిపించింది. జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మళ్లీ ప్రారంభమైంది. బుద్ధి మార్చుకోని పాకిస్థాన్ కాల్పుల విరమణకు నీళ్లు వదిలేసింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్ కయ్యానికి కాలు దువ్వుతుంది. అఖ్నూర్, రాజౌరి, ఆర్‌ఎస్ పురా సెక్టార్లలో కాల్పులు మళ్లీ ప్రారంభమైనాయి. దీంతో జమ్ముకశ్మీర్‌లో బ్లాక్‌అవుట్ కొనసాగుతుంది. ఉదంపూర్, నౌషెరా, పూంఛ్, సుందర్‌బని, ఆర్నియా, రాజస్థాన్‌లోనూ.. బ్లాక్‌అవుట్ కొనసాగుతుంది.

భారత సైనిక పోస్టులే లక్ష్యంగా శనివారం రాత్రి 9 గంటల సమయంలో పాక్ ఉగ్రమూక కాల్పులకు తెగబడింది. దీంతో వెంటనే అప్రమత్తమైన భారత్ ఆర్మీ దాడులను తిప్పికొట్టే పనిలో పడ్డాయి. ఉధంపూర్‌లో బ్లాక్‌అవుట్ మధ్య భారత వైమానిక రక్షణ దళాలు పాకిస్తాన్ డ్రోన్‌లను అడ్డగించాయి. దీంతో గగనతనంలో పేలుళ్ల శబ్దాలు మిన్నంటాయి.



శ్రీనగర్‌లో వరుసగా పేలుళ్ల శబ్దాలు వినిపించాయంటూ సీఎం ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు. ఈ మేరకు Xలో పోస్ట్ చేశారు. ఏం జరుగుతోంది.. ఇది కాల్పుల విరమణ కాదు. అంటూ ట్వీట్ చేశారు. ఎల్‌వోసీలో మళ్లీ కాల్పులు ప్రారంభమైనాయి. శనివారం రాత్రి జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మిన్నంటింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్ కయ్యానికి కాలు దువ్వుతోంది. దీంతో జమ్ముకశ్మీర్‌లో బ్లాక్‌అవుట్ కొనసాగుతుంది. భారత సైనిక పోస్టులే లక్ష్యంగా పాకిస్థాన్ కాల్పులు జరుపుతోంది. ఉదంపూర్, నౌషెరా, పూంఛ్, సుందర్‌బని, ఆర్నియా, కథువా సెక్టార్లలో కాల్పుల మోత, శ్రీనగర్‌లో వరుసగా పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఈ మేరకు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేలుళ్ల శబ్దాలు వినిపించాయని ట్వీట్ చేశారు. కాగా గత కొన్ని రోజులుగా భారత్ దెబ్బకు అల్లాడిపోయిన పాకిస్తాన్.. భారత్ దాడులు ఆపితే తాము కూడా దాడులు ఆపుతామని ప్రకటించింది. దీంతో జోక్యం చేసుకున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరు దేశాలకు సంధి కుదిర్చారు. దీంతో నేటి సాయంత్రం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూ ప్రకటనలు కూడా ఇచ్చారు. కానీ వక్రబుద్ధి మార్చుకోని పాక్ కయ్యానికి కాలు దువ్వుతోంది. మళ్లీ బోర్డర్ వెంబడి కాల్పులకు తెగబడటంతో ఇండియన్ ఆర్మీ అప్రమత్తమైంది.






## హైదరాబాద్‌లో గ్రాండ్‌గా మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం

హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు గ్రాండ్ గా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

శనివారం సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు. వివిధ దేశాల ప్రతినిధులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర అధికారులు ఈ కార్యక్రమాలో పాల్గొన్నారు.




## భారత సైనికులకు మద్దతుగా ప్రజలందరూ నిలవాలి : కిషన్ రెడ్డి

పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం ధైర్యంగా స్పందించిందని, దేశ భద్రత కోసం సైనికులు చూపుతున్న వీరోచిత పోరాటానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. పహల్గాంలో అమాయకులపై జరిగిన ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత ఆర్మీ గట్టి సమాధానం చెప్పిందని తెలిపారు. శనివారం బషీర్‌బాగ్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కిషన్ రెడ్డి, దేశ యోధులకు శక్తి, విజయాలు కలగాలని ప్రార్థించారు. ఆలయం వద్ద 'జై శ్రీరాం', 'జై శివాజీ' నినాదాలతో భక్తులు సంఘీభావం ప్రకటించారు.




## ఉగ్రవాద దాడి ఇక యుద్ధ దాడే .. కేంద్రం సంచలన నిర్ణయం

దేశ భద్రత విషయంలో భారత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఉగ్రవాద దాడులను యుద్ధ చర్యలుగా పరిగణించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. "తీవ్రవాద చర్యలను సహించేది లేదు. పాకిస్తాన్‌లోకి చొరబడి వెంటాడి మరీ విధ్వంసకారులను మట్టుబెట్టాలి. ఉగ్రవాద చర్యలను సరైన రీతిలోనే ఎదుర్కోవాలి" అని ఆయన తేల్చి చెప్పారు.

## ప్రభుత్వంలో ఉమ్మడి ఖమ్మం వాళ్లదే హవా.. మంత్రి ఉత్తమ్ ఫన్నీ కామెంట్స్

### సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగు నీరు




నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం జలసౌధలో సీతారామ సాగర్ బ్యారేజీ మరియు సీతారామ ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి నదీ జలాలు తీసుకురావడం కోసం ఏర్పాటు చేసిన సీతమ్మసాగర్, సీతమ్మ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై వివరణ ఇచ్చారు. "ఈ ప్రాజెక్టు ద్వారా 7,80,000 ఎకరాలకు సాగు నీరును అందించడం మా ముఖ్య లక్ష్యం" అని మంత్రి అన్నారు.

## నీ అబద్ధం తాత్కాలికం.. మా నిజం శాశ్వతం




మంగళగిరి నియోజకవర్గంలో స్వయం ఉపాధికి తోడ్పాటుగా మహిళలకు పసుపు రంగు కుట్టు మిషన్లు అందజేశామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శుభానికి సంకేతంగా ఈ పసుపు రంగును ఎంచుకున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలపై రాజకీయ రంగులు వేసే ఆలోచన తమకు లేదని పేర్కొంటూ, "జనం సొమ్ముతో పెట్టిన పథకాలపై పార్టీ రంగులు వేయడం మాకెప్పటికీ అవసరం లేదు. అబద్ధం తాత్కాలికం, కానీ నిజం శాశ్వతం" అంటూ లోకేశ్ సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు

## నేటి మాట

ఇంకొకరితో పోరాడి జయించిన విజయం కంటే ఆత్మవిజయం పొందడమే అత్యుత్తమం



- గౌతమ బుద్ధుడు

## కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించడం అత్యంత దుర్మార్గం : విక్రమ్ మిస్రీ




సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. శనివారం రాత్రి దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాల్పుల విరమణ అవగాహనను పాక్ ఉల్లంఘించడం సరికాదన్నారు. డీజీఎంవో మధ్య జరిగిన అవగాహనను ఉల్లంఘించడాన్ని ఖండిస్తున్నట్టు చెప్పారు. కొన్ని గంటలుగా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, ఇది అత్యంత దుర్మార్గమని ఘాటుగా స్పందించారు.

## ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాల్సిందే - డాక్టర్ కె. నారాయణ

భారత్–పాకిస్థాన్ కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ తెలిపారు. అయినప్పటికీ, పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి చేసిన వారిని భారత్ ఉగ్రవాద వ్యతిరేక చర్చల్లో అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదం మానవత్వానికి వ్యతిరేకంగా, అది ఏ మతం, కులం లేదా ప్రాంతం వారిది కాని దాన్ని సమూలంగా నిర్మూలించాల్సిందేని ఆయన స్పష్టం చేశారు.




మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, "ఈ దుర్ఘటనలతో ఎప్పటికీ అల్లేకావాల్సిన బాధను మితిమీరినవారికి మాత్రమే అర్థం" అని నారాయణ వ్యాఖ్యానించారు.

## మోడీజీ పాకిస్తాన్‌ని లేపేయండి - మల్లారెడ్డి




పాకిస్తాన్ పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఇండియాతో పెట్టుకున్న పాకిస్తాన్ ను ప్రపంచ మ్యాప్ నుంచి లేపాయాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుత్బుల్లాపూర్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ (మల్లారెడ్డి హెల్త్ సిటీ)లో ఆపరేషన్ సిందూర్ లో దేశ సైనికులకు సంఘీభావంగా కార్యక్రమం జరిగింది. ఇందులో మాజీ మంత్రి హరీష్ రావు , వివేకానంద, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## భారత సైన్యం పోరాటం అద్భుతం : హరీశ్‌రావు

పాకిస్తాన్‌లోని ఉగ్రవాద గూళ్లను నిలువరించేందుకు భారత సైన్యం చూపిన ధైర్యసాహసాలు ప్రశంసనీయం అని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదులు పహల్గాంలో చేసిన దాడి తీవ్ర విచారం కలిగించిందని పేర్కొన్నారు.

సిద్దిపేటలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో 108 హోమ కుండాలతో నిర్వహించిన హనుమాన్ యజ్ఞంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన, "ఇలాంటి పూజా కార్యక్రమాలు దేశానికి శాంతి, ప్రజలకు మానసిక శాంతి కలిగిస్తాయి. ఉగ్రవాదానికి అంతం కరుణించాలని, మన సైనికులకు విజయాలు కలగాలని ప్రార్థించాం" అన్నారు.

తెలంగాణలో భక్తి కార్యక్రమాలకు ఒక నూతన దిశగా ఈ హనుమాన్ యజ్ఞం మొదలైనట్లు ఆయన తెలిపారు. ప్రత్యేకంగా యువత ఈ దివ్య కార్యంలో భాగమవుతూ భక్తి మార్గాన్ని అనుసరించడం హర్షణీయమని కొనియాడారు. ఎండలో చెప్పుల్లేకుండా తిరుగుతున్న యువత భక్తి పట్ల చూపుతున్న నిబద్ధతను హరీశ్ రావు ప్రశంసించారు.

ఈ సాయంత్రం సిద్దిపేట క్యాంప్ ఆఫీస్‌లో భజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కోమటి చెరువులో ప్రతి సంవత్సరం జరిగే తెప్పోత్సవాన్ని ఈసారి గోదావరి నీటితో మరింత ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఈ రకమైన కార్యక్రమాలు సమాజంలో చక్కటి మార్గదర్శకాలుగా నిలుస్తాయని, ప్రజలంతా మంచి మార్గాన్నే అనుసరించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఉగ్రవాద దాడి ఇక యుద్ధ దాడే .. కేంద్రం సంచలన నిర్ణయం

దేశ భద్రత విషయంలో భారత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఉగ్రవాద దాడులను యుద్ధ చర్యలుగా పరిగణించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. "తీవ్రవాద చర్యలను సహించేది లేదు. పాకిస్తాన్‌లోకి చొరబడి వెంటాడి మరీ విధ్వంసకారులను మట్టుబెట్టాలి. ఉగ్రవాద చర్యలను సరైన రీతిలోనే ఎదుర్కోవాలి" అని ఆయన తేల్చి చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో దేశ భద్రతపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన అనంతరం ప్రధాని మోడీ ఈ నిర్ణయం తీసుకున్నారు. సరిహద్దుల్లో ఉగ్రవాద శిబిరాలపై నిఘా పెంచాలని, అవసరమైతే సైనిక చర్యలకు కూడా వెనుకాడవద్దని ఆయన సైన్యానికి సూచించారు.

ఈ నిర్ణయం ప్రకారం, ఉగ్రవాద దాడులను కేవలం శాంతిభద్రతల సమస్యగా కాకుండా, దేశంపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. దీంతో సైన్యానికి మరింత స్వేచ్ఛ లభిస్తుంది. ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు సైన్యానికి పూర్తి అధికారం లభిస్తుంది. భారత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పాకిస్తాన్‌కు స్పష్టమైన హెచ్చరికగా పరిగణించవచ్చు. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తే తీవ్ర పరిణామాలు తప్పవని భారత్ స్పష్టం చేసింది. ఇకపై ఉగ్రవాద చర్యలను భారత్ ఏమాత్రం సహించబోదని, దీటుగా బదులివ్వడానికి సిద్ధంగా ఉందని ఈ నిర్ణయం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పింది.

## ప్రభుత్వంలో ఉమ్మడి ఖమ్మం వాళ్లదే హవా.. మంత్రి ఉత్తమ్ ఫన్నీ కామెంట్స్

ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష

ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 67 టీఎంసీల నీటి కేటాయింపు జరిగిందని" వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు మరియు సీతమ్మ సాగర్ మల్టీపర్పస్ ప్రాజెక్టుల పూర్తి చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

పర్యావరణ అనుమతులు, చట్టపరమైన చర్యలు

సీతమ్మ సాగర్ బ్యారేజీకి పర్యావరణ క్లియరెన్స్ లేకుండా పనులు ఆగిపోయాయని, దీనికి సంబంధించి క్లియరెన్స్ కోసం ప్రణాళిక రెడీ చేశామని చెప్పారు. "ఇప్పటికీ జాతీయ హరిత ట్రిబ్యూనల్ నుండి 53.41 కోట్ల జరిమానా విధించబడింది. దీన్ని రద్దు చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాము" అని మంత్రి చెప్పారు.

భూసేకరణ సమస్యలు, రివ్యూ సమావేశం

ప్రాజెక్టు పురోగతిపై చర్చిస్తూ, భూసేకరణ సమస్యలు, ఫారెస్ట్ ల్యాండ్స్ అనుమతులపై కూడా సమావేశంలో చర్చించారు. "ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణను పూర్తి చేయడం, టన్నెల్ నిర్మాణాలపై త్వరితగతిన పర్యావరణ అనుమతులు పొందేందుకు ప్రణాళికలు రూపొందించాం" అని తెలిపారు.

సీతారామ ప్రాజెక్టు – 97% పనులు పూర్తయ్యాయి

సీతారామ ప్రాజెక్టు మీద సమీక్ష నిర్వహించిన అనంతరం, "ఇప్పటికే 97 శాతం పనులు పూర్తయినవి. మూడు పంప్ హౌజ్‌ల నిర్మాణం పూర్తికావడంతో, నాలుగో పంప్ హౌజ్ నిర్మాణం దశలో ఉంది. పాలేరు లింక్ కెనాల్, సత్తుపల్లి ట్రంక్ కెనాల్, ఎన్కురు లింక్ కెనాళు పురోగతిలో ఉన్నాయి" అని మంత్రి చెప్పారు.

ఉమ్మడి ఖమ్మం వల్లే ప్రభుత్వానికి "హవా"

ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులపై సెటైర్ వేస్తూ, "ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులే ఇప్పుడు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు" అన్నారు. "సీతమ్మ సాగర్ ప్రాజెక్టు, సీతమ్మ ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తయ్యేందుకు మంత్రులు ఒత్తిడి తెస్తున్నారు" అని చెప్పారు.

సూపర్ పాసేజ్ పిల్లర్ల పరిశీలనకు కమిటీ

ప్రాజెక్టు పర్యవేక్షణ కోసం సీతారామ ప్రాజెక్టు కాలువ సూపర్ పాసేజ్ పిల్లర్ల పరిశీలనకు మంత్రుల సమక్షంలో కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. "కమిటీలో సీఈసీడీఓ, ఈఎన్సీ, కొత్తగూడెం సీఈ, సీఈ క్వాలిటీ కంట్రోల్ సభ్యులుగా నియమించారు" అని చెప్పారు.

ప్రతిపాదనలు, భూసేకరణ పురోగతిపై చర్చ

ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పురోగతిని సమీక్షించిన మంత్రి, "భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి, టన్నెల్ పనులను పూర్తి చేయాలి" అని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి 19,000 కోట్ల రూపాయల రివైజ్డ్ ఎస్టిమేషన్ దాఖలు చేసినట్లు మంత్రి తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య సూచనలు

ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య సైతం హాజరయ్యారు. "తమ ప్రతిపాదనలను పరిశీలనలోకి తీసుకుంటాం" అని మంత్రి అన్నారు.

ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు అదిత్యా దాస్ నాథ్, ఈఎన్సీ అనిల్ కుమార్, సీఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించడం అత్యంత దుర్మార్గం: విక్రమ్ మిస్రీ



సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. శనివారం రాత్రి దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాల్పుల విరమణ అవగాహనను పాక్ ఉల్లంఘించడం సరికాదన్నారు. డీజీఎంవో మధ్య జరిగిన అవగాహనను ఉల్లంఘించడాన్ని ఖండిస్తున్నట్టు చెప్పారు. కొన్ని గంటలుగా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, ఇది అత్యంత దుర్మార్గమని ఘాటుగా స్పందించారు. కాల్పుల ఉల్లంఘనకు సంపూర్ణ బాధ్యత పాక్‌దేనని స్పష్టం చేశారు. సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు సైన్యం తగిన విధంగా జవాబిస్తుందన్నారు. పాక్ అతిక్రమణను నిలువరించేందుకు సైన్యానికి సంపూర్ణ అధికారాలు ఇచ్చామని తెలిపారు. ఇప్పటికైనా ఈ ఉల్లంఘనలను పాకిస్థాన్ నిలువరిస్తుందని ఆశిస్తున్నట్టు విక్రమ్ మిస్రీ చెప్పారు.

## హైదరాబాద్‌లో గ్రాండ్ గా మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం

హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు గ్రాండ్ గా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ 2025 72వ ఎడిషన్ అందాల పోటీల కోలాహలం మొదలయ్యింది. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రం ఆథిత్యం వహిస్తుండగా.. మే 10 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ వేడుకను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో 120 పైగా దేశాల అందగత్తెలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రాండ్ ఓపెనింగ్

శనివారం సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు. వివిధ దేశాల ప్రతినిధులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర అధికారులు ఈ కార్యక్రమాలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతంతో ఈవెంట్ ని ప్రారంభించారు.ఆ తర్వాత దాదాపు 250 మంది కళాకారులు తెలంగాణ సాంప్రదాయ నృత్య పేరిణి ప్రదర్శించారు. అనంతరం వివిధ దేశాల అందగత్తెలు తమ ఫ్యాషన్ కాస్ట్యూమ్స్ లో ర్యాంప్ వాక్ చేస్తూ అలరించారు. ఈ పోటీలో భారతదేశం తరఫున నందిని గుప్తా, నికితా పోర్వాల్ పాల్గొంటున్నారు.

దాదాపు 20 రోజుల పాటు మిస్ వరల్డ్ పోటీల కార్యక్రమాలు జరుగనున్నాయి. కార్యక్రమంలో భాగంగా అందగత్తెలు పోటీలో పాల్గొనడంతో పాటు రాష్ట్రంలోని వివిధ చారిత్రాత్మక కట్టడాలు, ఆలయాలను సందర్శించనున్నారు. ఈ పోటీల ద్వారా తెలంగాణ రాష్ట్రం సంస్కృతి, వారసత్వం, పర్యాటక ప్రదేశాలను ప్రపంచానికి పరిచయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ మే 31, 2025న హైదరాబాద్‌లోని హైటెక్స్ సెంటర్‌లో జరగనుంది.

## మోడీజీ పాకిస్తాన్‌ని లేపేయండి - మల్లారెడ్డి

పాకిస్తాన్ పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఇండియాతో పెట్టుకున్న పాకిస్తాన్ ను ప్రపంచ మ్యాప్ నుంచి లేపాయాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుత్బుల్లాపూర్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ (మల్లారెడ్డి హెల్త్ సిటీ)లో ఆపరేషన్ సిందూర్ లో దేశ సైనికులకు సంఘీభావంగా కార్యక్రమం జరిగింది. ఇందులో మాజీ మంత్రి హరీష్ రావు , వివేకానంద, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడారు. పాకిస్తాన్‌తో ఇప్పటికీ బాధలు పడుతూనే ఉన్నాం... ఉగ్రవాదులను వాళ్లు పోషిస్తున్నారన్నారు. మోడీజీ పాకిస్తాన్‌ని లేపేయండి.. ముక్కలు, ముక్కలు చేసి పాకిస్తాన్‌ని మ్యాప్‌లో లేకుండా చేయండి అంటూ కోరారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పూర్తిగా నాశనం చేయండని డిమాండ్ చేశారు. ఇలాంటి ఉద్రిక్తతల టైంలో.. దేశం కోసం ఎలాంటి త్యాగానికి అయినా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. సరిహద్దులో పోరాటం చేయకపోవచ్చు.. కానీ సైనికుల కోసం రక్తదానానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు మల్లారెడ్డి.

## ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాల్సిందే - డాక్టర్ కె. నారాయణ

భారత్–పాకిస్థాన్ కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ తెలిపారు. అయినప్పటికీ, పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి చేసిన వారిని భారత్ ఉగ్రవాద వ్యతిరేక చర్చల్లో అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదం మానవత్వానికి వ్యతిరేకంగా, అది ఏ మతం, కులం లేదా ప్రాంతం వారిది కాని దాన్ని సమూలంగా నిర్మూలించాల్సిందేని ఆయన స్పష్టం చేశారు.

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, "ఈ దుర్ఘటనలతో ఎప్పటికీ అల్లేకావాల్సిన బాధను మితిమీరినవారికి మాత్రమే అర్థం" అని నారాయణ వ్యాఖ్యానించారు.

సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో, సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, మాజీ ఎంపీ మరియు డాక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ, భారత సైన్యం "ఆపరేషన్ సిందూర్" ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాద శిక్షణ కేంద్రాలను ధ్వంసం చేసిన సందర్భంగా, భారత సైనిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పినట్లు ప్రశంసించారు.

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి గురించి మాట్లాడుతూ, "ముష్కరులు బాధ్యులుగా నిలబడిన వ్యక్తులను ప్రతీకారం తీర్చుకునే విద్వేషాలు కనబరచడం దారుణం," అని ఆయన అన్నారు.

సరిహద్దుల వద్ద ప్రాణాలు కోల్పోయిన అగ్నివీర్ మురళి నాయక్‌కు ఘన నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సానుభూతి తెలియజేశారు.

ప్రపంచ దేశాలతో మరింత దౌత్య సంబంధాలను పటిష్టం చేసుకోవడం, అంతర్జాతీయ ఉగ్రవాదితో పోరాడటానికి సాంఘిక సమగ్రత అవసరం అని నారాయణ పేర్కొన్నారు. దీనితోపాటు, మాసుద్ అజర్ వంటి ఉగ్రవాదిని భారత్‌కు తీసుకురావడం కోసం చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

పాకిస్తాన్, చైనా సంబంధాలపై స్పందిస్తూ, "చైనా పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తుందనే భావన అపోహ మాత్రమే" అని నారాయణ పేర్కొన్నారు.

కేంద్రం కులగణన ప్రారంభించడానికి సీపీఐ పూర్తి మద్దతు తెలిపింది. అయితే, ఈ ప్రక్రియకు ఖచ్చితమైన సమయపరిమితి ఉండాలి అని డాక్టర్ కె. నారాయణ కోరారు. తద్వారా, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి కుల గణన పూర్తయ్యి, బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, వారికి పోటీ చేసే అవకాశాలు కల్పించాలన్నది ఆయన డిమాండ్.

హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రపంచ సుందరి పోటీలను తప్పుబట్టిన నారాయణ, "మహిళలను పూజించే ఈ దేశంలో, మహిళల అంగాంగ ప్రదర్శనతో అందాల పోటీల నిర్వహణకు ప్రభుత్వమే స్వయంగా ఏమి సందేశం ఇస్తోంది?" అని ప్రశ్నించారు. "ప్రపంచ సుందరీమణులను పర్యాటక ప్రదేశాలలో ఊరేగించడం ద్వారా ఈ రంగం అభివృద్ధి చెందుతుందా?" అని ఆయన వివరించారు.

## సొంతూరికి జవాన్ మురళీ నాయక్ భౌతికకాయం.. బోరున ఏడుస్తున్న తల్లిదండ్రులు!



భారత్–పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ భౌతికకాయం సొంతూరికి చేరింది. భౌతికకాయాన్ని ఆర్మీ అధికారులు అతడి ఇంటికి చేర్చారు. మురళీ భౌతికకాయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని గడ్డంతాండ పంచాయతీ కల్లితాండాకు ఆర్మీ అధికారులు తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహం చూసి మురళీ తల్లిదండ్రులు బోరున ఏడుస్తున్నారు. మురళీ భౌతికకాయంను చూసేందుకు స్థానికులు భారీగా వచ్చారు.

జవాన్ మురళీ నాయక్‌ను కడసారి చూడటానికి స్థానికులు భారీగా తరలివచ్చారు. చేతిలో మువ్వన్నెల జెండా పట్టుకుని 'భారత మాతకు జై', 'జై జవాన్', 'మురళీ నాయక్ అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు. పోలీసు బందోబస్తు నడుమ మురళీ భౌతికకాయాన్ని ప్రజల సందర్శన కోసం అధికారులు ఉంచారు. ఆదివారం స్వగ్రామంలో అధికారిక లాంఛనాలతో మురళీ అంత్యక్రియలు జరగనున్నాయి. ఇందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మురళీ పార్థివదేహాన్ని బెంగళూరు నుంచి కల్లితండాకు తీసుకొస్తున్న సమయంలోనూ రోడ్డు పొడవునా జనాలు జననీరాజనం పట్టారు.

## పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు : అసదుద్దీన్ ఒవైసీ

అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు అని హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు అని ఆయన గుర్తు చేశారు. జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి అని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. యుద్ధం జరిగితే.. భారతదేశంలోని ముస్లింలు దేశం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటారని ఇటీవల ఓవైసీ కామెంట్స్ చేశారు. మా దేశాన్ని రక్షించడానికి ఏదైనా చేస్తామన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోవాలని.. ఉగ్రవాదం ఏ దేశానికి మంచిది కాదని హితవు పలికారు.

## భారత సైనికులకు మద్దతుగా ప్రజలందరూ నిలవాలి: కిషన్ రెడ్డి

హైదరాబాద్: పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం ధైర్యంగా స్పందించిందని, దేశ భద్రత కోసం సైనికులు చూపుతున్న వీరోచిత పోరాటానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. పహల్గాంలో అమాయకులపై జరిగిన ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత ఆర్మీ గట్టి సమాధానం చెప్పిందని తెలిపారు.

శనివారం బషీర్‌బాగ్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కిషన్ రెడ్డి, దేశ యోధులకు శక్తి, విజయాలు కలగాలని ప్రార్థించారు. ఆలయం వద్ద 'జై శ్రీరాం', 'జై శివాజీ' నినాదాలతో భక్తులు సంఘీభావం ప్రకటించారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా సాగుతున్న ఈ పోరాటానికి ప్రజల మద్దతు అవసరమని కేంద్రమంత్రి అన్నారు.

పాకిస్తాన్ ఉగ్రవాదులు భారత్‌ను ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీయాలనే కుట్రలు చేస్తున్నాయని ఆరోపించిన కిషన్ రెడ్డి, గతంలో హైదరాబాద్‌లో జరిగిన లుంబినీ పార్కు, గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లను గుర్తు చేశారు. ఈ కిరాతక చర్యల పట్ల దేశ ప్రజలంతా ముక్తకంఠంతో స్పందిస్తూ సైనికులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు.

ఈ సందర్భంలో ప్రతి గ్రామంలో, మండలంలో, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సంఘీభావ ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికుల మన్ననలు పొందేందుకు అందరూ కుల, మత, భాషలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని ఆయన సూచించారు.

## నీ అబద్ధం తాత్కాలికం.. మా నిజం శాశ్వతం

మంగళగిరి నియోజకవర్గంలో స్వయం ఉపాధికి తోడ్పాటుగా మహిళలకు పసుపు రంగు కుట్టు మిషన్లు అందజేశామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శుభానికి సంకేతంగా ఈ పసుపు రంగును ఎంచుకున్నట్టు ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాలపై రాజకీయ రంగులు వేసే ఆలోచన తమకు లేదని పేర్కొంటూ, "జనం సొమ్ముతో పెట్టిన పథకాలపై పార్టీ రంగులు వేయడం మాకెప్పటికీ అవసరం లేదు. అబద్ధం తాత్కాలికం, కానీ నిజం శాశ్వతం" అంటూ లోకేశ్ సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు.

తన ఎమ్మెల్యే పదవికి ముందు నుంచే ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో నడుచుకుంటున్నానని తెలిపారు. మహిళలు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, చిన్న వ్యాపారుల వంటి వర్గాలకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సహాయం తన సొంత నిధులతో అందించానన్నారు.

విభిన్న సామాజిక వర్గాల మహిళలకు "స్త్రీశక్తి" పేరిట ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్లు, అవసరమైన మెటీరియల్, సర్టిఫికెట్లు కూడా అందించామని వెల్లడించారు. ఇవన్నీ తన వ్యక్తిగత ఖర్చుతో చేపట్టిన కార్యక్రమాలేనని తెలిపారు.

ప్రభుత్వ అధికారంలో లేకున్నా ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాలు చేపట్టినట్టు పేర్కొంటూ, ప్రజల నమ్మకమే తమ పార్టీకి బలమని వ్యాఖ్యానించారు.

## ఉగ్రవాదంపై భారత్ దృఢవైఖరి కొనసాగుతుంది: జైశంకర్

న్యూఢిల్లీ: ఉగ్రవాదంపై భారత ప్రభుత్వ వైఖరి ఎప్పటికీ మారదని, భవిష్యత్తులోనూ దీని పట్ల రాజీలేని, కఠినమైన దృష్టికోణాన్ని కొనసాగిస్తామని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని వ్యతిరేకించడమే భారత స్థిరమైన విధానమని ఆయన తెలిపారు.

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అనంతరం ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ చేపట్టిన ప్రతిస్పందన చర్యలు తీవ్రతరం కావడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అయితే అమెరికా మధ్యవర్తిత్వంతో భారత్–పాకిస్తాన్ కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చాయని జైశంకర్ తెలిపారు. సైనిక చర్యలు నిలిపివేయడానికి ఇరు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు.

'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత సైన్యం నిర్వహించిన లక్ష్యబద్ధ చర్యలపై స్పందిస్తూ, భారత సైన్యం ఎప్పుడూ దేశ భద్రతకు అంకితంగా పనిచేస్తుందని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రతిరోధించే విషయంలో భారత్ స్పష్టమైన ధోరణితో ముందుకెళ్తుందని, ఈ విషయంలో ఎలాంటి వెనుకడుగు ఉండదని ఆయన చెప్పారు.

విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకారం, శనివారం సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చిందని తెలిపారు. పాకిస్తాన్ మిలిటరీ సంప్రదింపుల ఫలితంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

## సరిహద్దుల్లో ఉద్రిక్తత.. శ్రీనగర్ నుంచి స్వస్థలాలకు తెలుగు విద్యార్థులు



భారత్–పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో శ్రీనగర్‌లోని షేర్–ఇ–కశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం లో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇందులో 300 మందికిపైగా విద్యార్థులు ఉండగా.. వీరిలో పలువురు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఉన్నారు. సరిహద్దుల్లో బాంబుల మోతతో ఆందోళన చెందుతున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. తమను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఏపీ, తెలంగాణ విద్యార్థులు లేఖ రాశారు. దీంతో కేంద్ర మంత్రి తక్షణమే స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్‌తో మాట్లాడారు. సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు. దీంతో ఏపీ, తెలంగాణ, తమిళనాడుకు చెందిన మొత్తం 23 మంది విద్యార్థులను బస్సుల్లో శ్రీనగర్ నుంచి దిల్లీకి పంపించారు. అక్కడి నుంచి స్వస్థలాలకు చేరుకోనున్నారు.


# అకాల వర్షానికి తడిసిన ధాన్యం.....

**టార్పాలిన్స్ లేక రైతులకు తీవ్ర నష్టం....**
**తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల వేడుకలు....**



హాసన్ పర్తి,10 మే (క్రాంతి న్యూస్ ):హసన్ పర్తి మండలం సూదన్ పల్లి గ్రామం లో ఐకేపీ సెంటర్ లో తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలనిరైతులు డిమాండ్ చేసారు.రైతులు మాట్లాడుతూ ఇక్కడ రైతులు చాలా రోజుల నుండి ధాన్యాన్ని ఎండబోసి కుప్పలుగా ఉంచారని అన్నారు.వడ్లు నింపడానికి సంచులు కొరత వల్ల ఎక్కడ ధాన్యం అక్కడే కుప్పలుగా ఉందని ఆవేదనవ్యక్తం చేశారు.దీంతో శనివారం భారీగా కురిసిన గాలివానకు కుప్పలుగా ఉన్న ధాన్యం మొత్తం తడిచాయని, కుప్పలుగా వున్నా ధాన్యం కుంటాలుగా మారాయి అని రైతులు తెలిపారు.ఈ సందర్భంగా ఇక్కడి రైతులు చాలా రోజుల నుండి సంచుల కోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి దీనికి సంబంధించిన అధికారులు వెంటనే సంచుల కొరత లేకుండా చూసి ఇక్కడ ధాన్యాన్ని లోడ్ చేసి త్వరగా ఐకెపి సెంటర్ నుండి ధాన్యం వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## తెలంగాణలో మూడు రోజులు వర్షాలు: హైదరాబాద్ వాతావరణ కేంద్రం



హైదరాబాద్,10 మే (క్రాంతి న్యూస్ ): తెలంగాణలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇవాళ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 కి.మీ. నుంచి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 కి.మీ. నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# ప్రైవేట్ విద్యాసంస్థల ప్రచారాలను నమ్మొద్దు..

**ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్....**

వరంగల్,10 మే (క్రాంతి న్యూస్ ):ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త కొత్త కొటేషన్ లతో రంగు రంగు ప్లెక్సీ లతో పెద్ద పెద్ద హెూర్డింగ్ లతో ఆకర్శించేలా ప్రైవేట్ విద్య సంస్థల మాయ ప్రచారాలను నమ్మి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు మోసపోవద్దని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు శుక్రవారం రోజున ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గ్రంధాలయం దగ్గర మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో కనీస వసతులు పరిమిషన్ లేకున్న కానీ ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్స్ తీసుకుంటున్న కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించక పోవడం చాలా బాధాకరం అని అన్నారు పుట్టగొడుగుల్లగా పుట్టుకోస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని మంద నరేష్ అన్నారు కొత్త కొత్త కోర్సలతో విద్యార్థుల తల్లిదండ్రులనీ ఆకర్శించి ప్రైవేట్ యాజమాన్యాలు అడ్మిషన్స్ చేయించుకొని తీరా తిరిగి చుస్తే ఆయా విద్యాసంస్థలలో అంతా డోళ్ళ అనేలా ఉన్నాయని విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఇష్టరాజ్యాంగ విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసులు చేస్తూ ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను వేదిస్తున్న యాజమాన్యల మీద చర్యలు తీసుకోవాలని మంద నరేష్ అన్నారు లక్షల్లో ఫీజులు తీసుకుంటా విద్యార్థులకు చదువు చెప్పకపోవడంతో చాలా మంది విద్యార్థులలో జూనియర్ కాలేజీలో ఫెయిల్ కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తూ అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నడుపుతున్న ప్రైవేట్ యాజమాన్యాల మీద




చర్యలు తీసుకొని వారిపై కఠినమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏభి ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఏభిఎస్ఎఫ్ నాయకులు ఇప్ప భరత్ భద్రన్న రమేష్ సాయి కిరణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు....

# మాావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**గార్ల మండల కేంద్రంలో రాజకీయ పార్టీల ప్రజాసంఘాల శాంతి ర్యాలీ**




గార్ల ,10 మే (క్రాంతి న్యూస్ ): మధ్యభారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన మారణకాండను ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వివిధ పార్టీల, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు

శనివారం నాడు గార్ల మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీ నెహ్రూ సెంటర్లో ప్రారంభించి డోర్నకల్ రోడ్డు మెయిన్ రోడ్ జై మందిర్ పోస్ట్ ఆఫీస్ రోడ్ ప్రధాన రహదారుల గుండా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఈ ర్యాలీని ఉద్దేశించి అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారును ఆపాలని, ఆదివాసులపై జరుగుతున్న హత్యాకాండను నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో నెలకొని ఉన్న సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని దండకారణ్యంలో అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికే ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్రేగుట్టల నుండి సైనిక బలగాలను వెంటనే ఉపసంహరించాలని, మధ్య భారతంలో దండకారణ్యంలో శాంతిని నెలకొల్పాలని, ఆదివాసులను అడవులను కాపాడాలని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు గుగులోత్ సక్రు బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు హరినాయక్ వివిధ పార్టీల ప్రజాసంఘాల నాయకులు మాలోత్ మాన్య నాయక్, కత్తి బాలరాజు, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, ఎస్.కె యాకుబ్ పాషా, మాగం లోకేష్, అంకెపాక కిరణ్, కే.రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# మా అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు

**- కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే మా అభివృద్ధి సాధ్యం**
**- తప్పుడు వార్తలను రాసిన వారిపై కేసులు నమోదు చేస్తాం**



చంద్రుగొండ,10 మే (క్రాంతి న్యూస్ ):బెండలపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర సౌర జల వికాస్ పథకం కింద మండలంలో 697 సోలార్ బోర్ పంప్ సెట్లు డ్రిప్ ఉచితంగా గిరిజన పోడు సాగుదారులకు అందిస్తుంది .దానిలో భాగంగా గ్రామంలో రెండు సోలార్ పంపుసెట్లును 12 రక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేశారు . మండలంలో ఎండ తీవ్రతగా ఎక్కువగా ఉండటంతో భూగర్భ జలాలు అడుగంటు పోతున్నాయి. ఈ క్రమంలోనే ఏర్పాటు చేసిన రెండు బోరుబావిలో ఒక దానిలో నీరు తక్కువగా వస్తుంది. మరొకటి సోలార్ పంప్ సెట్ అవ్వడంతో కొంత తక్కువగా విద్యుత్ ఉత్పత్తి ఉండడం చేత నీరు అందలేదని గిరిజన పోడు సాగుదారులు వెల్లడించారు .కొన్ని పత్రిక వారు గిరిజన పోడుదారుల అభివృద్ధి చూసి ఓర్వలేక స్థానిక ప్రతిపక్ష నేతలతో కలిసి తప్పుడు వార్తలు ను ప్రచురించి గిరిజన నిరుపేద పోడు సాగుదాల అభివృద్ధికి ఆదిలోనే తుంచాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తస్మాత్ జాగ్రత్త మా నిరుపేద గిరిజన బిడ్డలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది అనడంలో సందోహం లేదు.కానీ మా గిరిజన బిడ్డలు అభివృద్ధిని కొంతమంది గ్రామంలో అడ్డుకుంటున్నారు వారికి కొన్ని పత్రిక వారు అలా సహకరించడం వలన పత్రిక విలువలు మంట గడుస్తున్నాయి. మేము అందరం కలిసి తప్పుడు వార్తలు రాసిన వారి ఇంటిని ముట్టడి చేస్తామని మా అభివృద్ధికి అడ్డుపడేతే సహించేది లేదని ఇప్పుడు పత్రికలు మమ్మల్ని మా బ్రతుకులు మార్చేస్తున్న ఇలాంటి కొంతమంది తప్పుడు రాసిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇప్పుడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు మాకు అండగా ఉండి అభివృద్ధి పరుస్తూ ఆరు లక్ష రూపాయలు విలువ చేసే బోర్లను ఉచితం గా అందించడం చూసి ఓర్వలేక కొన్ని పత్రిక లు తప్పుడు రాతలు రాస్తున్నారని అలా రాసిన వారిపై ఎంతవరకైనా వెళ్తామని తగ్గే ప్రసక్తే లేదని డబ్బులు తీసుకుంటున్నారు అని అధికారులను కించపరిచేలా రాసిన ఆ విలేకరి ఇంటి ముందు మండలంలో గల 697 మంది



గిరిజన రైతులు వెళ్లి నిరూపణ చేయవలసిందిగా మర్యాదపూర్వకంగా కోరుతాం చేయని పక్షంలో . తప్పుడు వార్తలు రాసిన వారి సంస్థలు కఠిన చర్యలు తీసుకోవాలని అలా జరగని పక్షంలో మండలంలో పత్రికను అడ్డుకోవడమే కాక అతనిపై 697 మందితో కేసు పెట్టించడం జరుగుతుంది.




# ఉద్యోగులందరూ జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలి : శ్రీశైలం ఆలయ ఈవో

శ్రీశైలం,10 మే (క్రాంతి న్యూస్ ): శ్రీశైలం క్షేత్రాన్ని సందర్శించే ప్రతి భక్తుడికి కూడా తమ తీర్థయాత్ర పూర్తి సంతృప్తినివ్వాలని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. భక్తులకు వసతి కల్పన, సౌకర్యవంతమైన దర్శనం, అన్నప్రసాదవితరణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. దేవస్థాన పరిపాలనా సంబంధిత అంశాలపై శ్రీనివాసరావు సమీక్షించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులందరూ కూడా ఎప్పటికప్పుడు వారివారి విభాగాల సిబ్బందికి తగు దిశానిర్దేశం చేస్తూ సమన్వయంతో విధులను నిర్వర్తింపజేయాలన్నారు. ఏ ఉద్యోగి కూడా తన విధినిర్వహణలో అలసత్వంతో ఉండకూడదని హెచ్చరించారు. ఉద్యోగులందరు కూడా జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలన్నారు. అదేవిధంగా విధినిర్వహణలో పారదర్శకత ఎంతో ముఖ్యమన్నారు.

కాగా రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీకనుగుణంగా ఆయా మౌలికసదుపాయాలు కల్పించేందుకు ఇంజనీరింగ్ విభాగంవారు శాస్త్రీయ అంశాల ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అదేవిధంగా రాబోవు అవసరాలను దృష్టిలో పెట్టుకుని క్షేత్రాభివృద్ధికి సంబంధించిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అన్ని నిర్మాణ పనులను కూడా సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలకు నాణ్యమైన మెటీరియల్‌ను వాడాలన్నారు. అదేవిధంగా పనులలో తప్పనిసరిగా పూర్తిస్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆయా పనులలో ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలన్నారు. క్షేత్రపరిధిలో మరిన్ని శౌచాలయాలను నిర్మించాలన్నారు. ఇటీవల పూర్తి చేయబడిన ఇంజనీరింగ్ పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, సమీప భవిష్యత్తులో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు.

భక్తులు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనానంతరం క్షేత్రపరిధిలోని పంచమఠాలు, మల్లమ్మమందిరం, గో సంరక్షణశాల, ఉద్యానవనాలు మొదలైనవాటిని దర్శించే విధంగా భక్తులలో మరింత అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఉద్యానవనాలలో కూడా మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఉద్యానవనాలలోని నడకదారులలో బండపరుపులకు అవసరాన్నిబట్టి మరమ్మతులు చేయాలన్నారు. ఉద్యానవనాల చుట్టూ ఉన్న కటాంజనాలకు ఎప్పటికప్పుడు పెయింటింగ్ పనులు చేపడతుండాలన్నారు.

ఆయా ఉద్యానవనాలలో, తోటలలో మరిన్ని వృక్షజాతులను, ఔషధమొక్కలను, పండ్లమొక్కలను నాటాలన్నారు. ముఖ్యంగా శ్రీస్వామిఅమ్మవార్లకు కైంకర్యానికి వినియోగించే పూలమొక్కలను అధికసంఖ్యలో నాటాలన్నారు. అదేవిధంగా క్షేత్రపరిధిలో బిల్వం మొక్కలను ఎక్కువగా పెంచాలన్నారు. రాబోవు వర్షాకాలం ముగిసేలోగా క్షేత్రంలో కనీసం 3వేల మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మొక్కలునాటే కార్యక్రమం ప్రణాళికబద్దంగా ఉండాలన్నారు. దేవతావృక్షాలు, నీడనిచ్చే మొక్కలు, పూలమొక్కలు, పండ్లమొక్కలు, సుందరీకరణ మొక్కలు ఆయా ప్రదేశాలలో నాటేవిధంగా సమగ్రమైన ప్రణాళికలు రూపొందించుకుని తదనుగుణంగా మొక్కలు నాటాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ మొత్తం మొక్కలలో 30శాతం మేరకు దేవతావృక్షాలను నాటాలన్నారు. క్షేత్రపరిధిలోని పార్కింగు ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలలో నీడనిచ్చే చెట్లు నాటాలన్నారు. వలయరహదారికి ఇరుపువైపులా కూడా మరిన్ని నీడనిచ్చే మొక్కలను నాటాలన్నారు.

రుద్రాపార్కులోని ఏకశిలా రుద్రదేవుని విగ్రహం ఎదురుగా రాతినందిని నెలకొల్పేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉద్యానవనాలలో చిన్నపిల్లలు ఆడుకునేందుకు మరిన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఉద్యానవనాలలో తిరగలి, రోకలి, కవ్వం, సన్నెకల్లు మొదలైన గృహోపకరణాల నమూనాలను ఉద్యానవనాలలో ఏర్పాటు చేయాలన్నారు. దీనివలన మన పూర్వజీవనాధారాలపై చిన్నపిల్లలలో అవగాహన కలుగుతుందన్నారు. గోశాలలో శుచి, శుభ్రతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీనివలన గోశాలలో పవిత్రత వాతావరణం నెలకొంటుందన్నారు. ముఖ్యంగా గోవులకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటికి కాలానుగుణంగా టీకా మందులను వేయించాలని ఆదేశించారు. గోవుల సంరక్షణకు అవసరమైన ఔషధాలన్నింటిని తగినతంగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీకార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, అన్నివిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హెల్మెట్లు పంపిణీ



తిరుమల,10 మే (క్రాంతి న్యూస్ ):తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం వారి ఉద్యోగులకు హెల్మెట్లను పంపిణీ చేసింది. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శనివారం తిరుమలలోని తన క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీటీడి ఉద్యోగుల భద్రతను నిర్ధారించడంలో భాగంగా హెల్మెట్లను పంపిణీ చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

గుంటూరుకు చెందిన జాలాది రఘురామ్, ఢిల్లీకి చెందిన కేసీఎన్ హెల్మెట్స్ అధిపతి నవీన్ హెల్మెట్లను విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. మొదటి దశలో దాదాపు రూ.5 లక్షల విలువైన 555 హెల్మెట్లను విరాళంగా ఇచ్చినట్లు వెల్లడించారు. మరో 15 రోజుల్లోపు అదనంగా 500 హెల్మెట్లను విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇవి నాణ్యత, వినియోగంలో సంతృప్తికరంగా ఉన్నాయని తేలితే, మరో 5 వేల హెల్మెట్లను అందిస్తామని టిటిడి ఛైర్మన్ తెలిపారు.

# ఆర్మీ జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి అండగా బాలకృష్ణ.. ఆర్థిక సాయం ప్రకటన




జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పోరాడుతూ వీరమరణం పొందిన ఏపీ జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఆర్థిక సాయం ప్రకటించారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళీ నాయక్ ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన సంగతి తెలిసిందే. మురళీ నాయక్ వీరమరణం పట్ల ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక సాయం ప్రకటించారు. మంత్రి సవిత చేతుల మీదుగా రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు.

తాజాగా జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి నందమూరి బాలకృష్ణ ఆర్థిక సాయం ప్రకటించారు. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉండేందుకు తన వంతుగా ఒక నెల జీతాన్ని ఇస్తున్నట్లు నందమూరి బాలకృష్ణ ప్రకటించారు. మే 12వ తేదీ బాలకృష్ణ మురళీ నాయక్ స్వగ్రామం కల్లితండాకు వెళ్లనున్నారు. జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్న బాలకృష్ణ.. అనంతరం ఆర్థిక సాయాన్ని వారికి అందజేయనున్నారు. మరోవైపు మురళీ నాయక్ పార్థివ దేహాన్ని శనివారం స్వగ్రామానికి తీసుకువచ్చారు. బెంగళూరు నుంచి కల్లితండాకు తీసుకువస్తున్న సమయంలో జై జవాన్ జై జవాన్ అంటూ రోడ్డు పొడవునా జనం నివాళులు అర్పించారు. వర్షం పడుతున్నా లెక్కచేయకుండా తండోపతండాలుగా తరలివచ్చారు. ఆదివారం మురళీ నాయక్ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు.



జాతీయ రక్షణ నిధికి అయ్యన్నపాత్రుడు విరాళం

మరోవైపు ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు జవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల జీతం రూ.2.17 లక్షలను నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాద నిర్మూలనలో సాయుధ దళాల ధైర్యసాహసాలు, పోరాటం దేశ ప్రజలందరికీ గర్వకారణమని అయ్యన్నపాత్రుడు అన్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న జవాన్ల కోసం తన జీతం విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు అయ్యన్నపాత్రుడు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. దేశభక్తి ఉన్న వారందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని అయన్నపాత్రుడు పిలుపునిచ్చారు.

# మురళీ నాయక్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం: ఏపీ సీఎం



దేశభక్తితో వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దేశం కోసం వీర మరణం పొందిన జవాన్ తల్లిదండ్రులకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం అని సీఎం హామీ ఇచ్చారు. వీరమరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు సీఎం మౌనం పాటించారు. ఉరవకొండ నియోజకవర్గం ఛాయాపురంలో వీర సైనికుడు మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఛాయాపురం ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 'భారతదేశం టెర్రరిజానికి వ్యతిరేకం. కాశ్మీర్‌లో అతికిరాతకంగా ఆడబిడ్డల ఎదురుగా మగ వాళ్లను ఇష్టానుసారంగా చంపేశారు. ప్రధానమంత్రి 'సింధూర్' అనే కార్యక్రమం పెట్టి టెర్రరిస్టులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పాకిస్థాన్ మన మీద దాడులు చేస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశ భక్తితో వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం. జవాన్ కుటుంబ సభ్యులతో ఇప్పుడే మాట్లాడినా, దేశం కోసం వీర మరణం పొందిన మురళీ నాయక్ తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా. బార్డర్‌లో ఉండి నిద్రాహారాలు మాని దేశ రక్షణ చేస్తుండటంతో మనం హాయిగా నిద్రపోతున్నాం. పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడటం మంచిది కాదు. దేశం చేసే పోరాటానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలి' అని సీఎం చంద్రబాబు చెప్పారు. భారత్ మాతకు జై అని చంద్రబాబు నినాదాలు చేశారు.

# 96 ఏళ్ల వృద్ధురాలితో కలిసి భోజనం చేసిన పవన్.. కారణం ఏంటంటే?



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. తన వీరాభిమాని అయిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి భోజనం చేశారు. పేరంటాలు కోరిక మేరకు ఈరోజు జనసేన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి.. ఆవిడతో కలిసి పవన్ భోజనం చేశారు. అంతేకాదు చీర, లక్ష రూపాయల నగదును కూడా అందించారు. డిప్యూటీ సీఎంను కలవడమే కాకూండా.. భోజనం చేయడంతో పేరంటాలు సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. పవన్ కల్యాణ్‌తో పేరంటాలు భోజనం వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన పోతుల పేరంటాలు.. పవన్ కల్యాణ్, జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ తెలిసిందే. పవన్ మీది అభిమానంతో ఆయన విజయం సాధించాలని గ్రామంలోని వేగులమ్మ తల్లికి పేరంటాలు పొర్లు దండాలు పెట్టారు. పవన్ గెలిస్తే అమ్మవారికి గరగ చేయించి సమర్పిస్తానని మొక్కుకున్నారు. పవన్ భారీ మెజారితో గెలవడంతో.. తనకు వచ్చే పింఛను సొమ్ములో రూ.2,500 చొప్పున పోగు చేసింది. 2025 మే నెలతో రూ.27 వేలు కాగా.. ఆ సొమ్ముతో అమ్మవారికి గరగ చేయించి సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి భోజనం చేయాలనుందని చెప్పారు. విషయం తెలుకున్న డిప్యూటీ సీఎం ఈరోజు పేరంటాలును క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించారు.



# హనుమాన్ భక్తులకు అన్నప్రసాద వితరణ

**గురు స్వామిని సన్మానించిన హనుమాన్ భక్తులు**



ములుగు జిల్లా ,10 మే (క్రాంతి న్యూస్ ):ములుగు మండలం జంగలపల్లీ క్రాస్ రోడ్ లో బ్రాహ్మణి స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన కుటీరంలో గల హనుమాన్ భక్తులు ఇంచర్ల రామస్వామి గుట్ట వద్ద గల హనుమాన్ ఆలయంలో సంపంగి అనిల్ కన్నె స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం చందనోత్సవ కార్యక్రమం నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా హనుమాన్ భక్తులకు భిక్షను సిద్ధం చేసే పిట్టల మహేందర్ గురుస్వామికి కన్నె స్వాముల చేత ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు అధికలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న స్వామి, కంచర్ల రాజు స్వామి, కునూరు రమేష్ స్వామి ,బురం వెంకటేష్ స్వామి , బుర్ర సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# నాంచారమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఎస్ఐ సతీష్

**మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రానుండడంతో ముందస్తు జాగ్రత్తలు**



ములుగు జిల్లా ,10 మే (క్రాంతి న్యూస్ ): వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ గ్రామ సమీపంలోని పంట పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ ఆలయంలో ఈనెల 12 నుంచి వారం రోజులపాటు జాతర జరగనుండగా శనివారం ఎస్సై జక్కుల సతీష్, ట్రైనీ ఎస్సై జగదీశ్వర్ రెడ్డి లు జాతర ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు మంత్రి సీతక్క తో పాటు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు వచ్చే అవకాశాలు ఉండడంతో ముందు జాగ్రత్తగా ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్ మాట్లాడారు. జాతరకు తరలివచ్చే భక్తుల కోసం సౌకర్యాలనుకల్పించాలని ఉత్సవ కమిటీ చైర్మన్, తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజుకు సూచించారు.

అవాంఛనీయ సంఘటనలు జరకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తిశ్రద్ధలతో నాంచారమ్మ జాతరను జరుపుకోవాలని, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీలకు ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ములుగు జిల్లా అధ్యక్షుడు, కేతిరి బిక్షపతి, ఉత్సవ కమిటీ డైరెక్టర్లు పల్లకొండ భాస్కర్, కోనేటి రాజు, కూతాటి శ్రీనివాస్, బండి మహేష్, దేవర్ల సతీష్, దేవర్ల పరమేష్, రైతులు చిర్ర గణేష్, రామకృష్ణ తదితరులున్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిధిలో డ్రోన్లపై నిషేధం: సైబరాబాద్ సీపీ



హైదరాబాద్,10 మే (క్రాంతి న్యూస్ ): నగరంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. విమానాశ్రయానికి 10 కి.మీ. పరిధిలో డ్రోన్లపై నిషేధం విధించినట్లు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. డ్రోన్లపై నిషేధం జూన్ 9 వరకు అమల్లో ఉంటుందని చెప్పారు.


బాణసంచా కాల్చడంపై నిషేధం: సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణసంచా కాల్చడంపై నిషేధం విధించినట్లు చెప్పారు. ఆకస్మిక శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దని విజ్ఞప్తి చేశారు. బాణసంచా పేలుళ్లను ఉగ్ర కార్యకలాపాలుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉందన్నారు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌరులు సహకరించాలని, పోలీసుల ఆదేశాలను

## తెలుగు విద్యార్థులను తరలించేందుకు ఏర్పాట్లు

కశ్మీర్ లో చిక్కుకుపోయిన తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అక్కడి అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఈ మేరకు ఏపీ, తెలంగాణకు చెందిన 23మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తమను కశ్మీర్ నుంచి తరలించి ఆదుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు విద్యార్థులు లేఖ రాశారు. వెంటనే స్పందించిన బండి సంజయ్ నేరుగా విద్యార్థులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జిల్లా కలెక్టర్, ఎస్‌కెయూఏఎస్‌టీ వర్సిటీ అధికారులతో మాట్లాడి తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. కేంద్రమంత్రి సూచనతో జమ్మూ-కశ్మీర్ అధికార యంత్రాంగం 23 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టింది. అయితే అంతకుముందే కొందరు ఢిల్లీకి చేరుకున్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ ఉత్సవ సభ్యుల నియామకం



Office of the Commissioner
Endowment Department, Telangana, Hyderabad.

**Proceedings in Rc.No.F4/6536/2025, Date: 09.05.2025.**

Sub: Endowments Department – Sri Renuka Yellamma Temple, Husnabad Village and Mandal, Siddipet District – Constitution of a Festival Committee – Orders Issued.

Ref: Rc.No.E/764/2025, Date: 08.05.25 from the Assistant Commissioner, Endowments Department, Medak.

ॐ ॐ ॐ

In exercise of the powers vested in him under Section 15 of the Telangana Charitable and Hindu Religious Institutions and Endowments Act.1987 (Act No.30 of 1987) and Appointment of Trustee Rules, 1987, the Commissioner, Endowments Department, Hyderabad hereby constitutes the following Festival Committee members for the celebration of the Annual Jathara of Sri Renuka Yellamma Temple, Husnabad Village and Mandal, Siddipet District. The members of the Festival Committee appointed herein shall hold office from 12th May 2025 to 11th June 2025, duly ensuing peaceful conduct of the festival.

Sarvasri

1. Pachimatla Radha
2. Pudhari Srinivas
3. Pachimatla Srikanth
4. Perumandla Narsa Goud
5. Muppeda Raji Reddy
6. Gadipe Rama Devi
7. Veera Raju Patel
8. Byri Srinivas Mudiraj
9. Gajula Bhagavan Netha
10. Duddela Srinivas
11. Savula Venkata Swamy
12. Lavudya Khylu Naik
13. Bekkanti Rajaiah
14. Chantaboina Sharvandha Raju Yadav

The Assistant Commissioner, Endowments Department, Medak to take necessary action in the matter accordingly.

Sd/- S Venkata Rao
Director

//f.b.o.//

Assistant Commissioner (H.O)

To,
1. All the above persons (through Sl.No.02).
2. The Assistant Commissioner, Endowments Department, Medak.
3. The Executive Officer of the subject temple (through Sl.No.02)
4. Copy to the Deputy Commissioner, Endowments Department, Warangal.
5. Extra.

**14 మంది సభ్యులుగా నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ**

హుస్నాబాద్,10 మే (క్రాంతి న్యూస్ ):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం జాతర ఉత్సవాలు ఈనెల 12 నుంచి జూన్ 12 వరకు జరుగుతున్నందున బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల జాతర ఉత్సవ కమిటీ సభ్యులుగా 14 మందిని ఉత్సవ కమిటీ సభ్యులుగా దేవాదాయ శాఖ నియమించింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులుగా పచ్చిమట్ల రాధ పూదరి శ్రీనివాస్ పచ్చిమట్ల శ్రీకాంత్ పెరుమాండ్ల నర్సాగౌడ్ ముప్పిడి రాజిరెడ్డి గడిపే రమాదేవి వీర రాజు పటేల్ బైరి శ్రీనివాస్ ముదిరాజ్ గాజుల భగవాన్ నేత దుద్దెల శ్రీనివాస్ చావుల వెంకటస్వామి లావుడియా బెక్కంటి రాజయ్య శాతబోయిన స్రవందరాజు యాదవ్ నియమించిన్నట్లు ఆలయ ఈవో పి కిషన్ రావు తెలిపారు.

# భారత సైన్యానికి మద్దతుగా శ్రీ రామాలయం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని వేడుకోలు**



నర్సంపేట,10 మే (క్రాంతి న్యూస్ ):వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నెక్కొండ గ్రామంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు దేవదాయ శాఖ తెలుపు మేరకు శనివారం గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు శ్రావణ్ శాస్త్రి ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ భక్తులకు, గ్రామస్తులకు మనోధైర్యాన్ని ప్రసాదించారు. ఆపరేషన్ సింధూర్లో పోరాడుతున్న భారత్ సైన్యానికి ఎలాంటి హాని జరగకుండా చూడటం తో పాటు శత్రు సైన్యం నశించే విదంగా చూడాలని ఆంజనేయస్వామిని వేడుకున్నారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆలయంలో స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో హనుమాన్ భక్తులు. జాటోత్ అనిల్ నాయక్. గురుస్వామి గూగులో జయరాం . బోడ నరసింహ ఫీల్డ్ అసిస్టెంట్. మాలోతు హరిలాల్. భూక్య బాలాజీ బీటెక్. గుగులోత్ గణేష్. మాలోతు బాలకృష్ణ లక్ష్మీనారాయణ. చందు స్వామి గుండ్రపల్లి. రాజు స్వామి. రమేష్ స్వామి. గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**మే 20న దేశవ్యాప్త సమ్మె సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్....**





హసన్ పర్తి,10 మే (క్రాంతి న్యూస్ ):హసన్ పర్తి:కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో సీఐటీయూ నాయకులు గబ్బెట సతీష్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాగుల రమేష్ పాల్గొని మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని,100 సంవత్సరాల చరిత్ర ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వం 4లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని కార్పొరేట్ల ప్రయోజనాల కోసం లేబర్ కోడులను అమలుకు తెస్తున్నారని అన్నారు.12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నరని, సామాజిక భద్రత నుండి తప్పుకొని, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బిజెపి ప్రభుత్వం బరితెగించిందనీ, స్కీం వర్కర్స్ లో కార్మికులుగా గుర్తించాలనీ,నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. పనికి ఆహార పథకాన్ని 200 రోజుల పని దినాలు రూ.600 ఇవ్వాలని అన్నారు. మే 20న జరగబోయే దేశ వ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని రాగుల రమేష్ పిలుపునిచ్చారు

ఈ సమావేశంలో మండల కన్వీనర్ పుల్లా అశోక్, నాయకులు జనగాని శ్రీనివాస్, ఉడుత శ్రీవాణి,మాలోతు లలిత,మండల శ్యామ్,తుమ్మ లక్ష్మి పాల్గొన్నారు....

# కోడిగుడ్డులో పసుపు పచ్చ సొనను తినకుండా పక్కన పెడుతున్నారా..?

హెల్త్ న్యూస్ , 10 మే (క్రాంతి న్యూస్ ): కోడిగుడ్డును తినేటప్పుడు చాలా మంది



అందులో ఉండే పచ్చ సొనను పక్కన పెట్టి కేవలం తెల్ల సొన మాత్రమే తింటుంటారు. కానీ వాస్తవానికి కోడిగుడ్డు పచ్చ సొనలో అనేక పోషకాలు ఉంటాయి. తెల్ల సొనలో ఉండని అనేక పోషకాలు మనకు పచ్చ సొన ద్వారా లభిస్తాయి. కోడిగుడ్డు పచ్చ సొన తినని వారు అనేక పోషకాలను కోల్పోయినట్లే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్డు పచ్చ సొన తింటే కొలెస్ట్రాల్ అధికంగా ఉంటుందని, ఇది గుండె ఆరోగ్యానికి మంచిది కాదని చెప్పి చాలా మంది పచ్చ సొన తినేందుకు వెనుకడుగు వేస్తుంటారు. కానీ వాస్తవానికి ఒక గుడ్డు పచ్చ సొనలో మన శరీరానికి రోజుకు కావల్సిన కొలెస్ట్రాల్ కన్నా తక్కువగానే కొలెస్ట్రాల్ ఉంటుంది. కనుక రోజుకు ఒక గుడ్డు పచ్చ సొనను ఎలాంటి భయం లేకుండా తినవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దీంతో అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు.

**అనేక విటమిన్లు..**

కోడిగుడ్డు పచ్చ సొనలో విటమిన్లు ఎ, డి, ఇ, కె అధికంగా ఉంటాయి. ఇవన్నీ కొవ్వులో కరిగే విటమిన్లు. అందువల్ల కోడిగుడ్డు పచ్చ సొనను తింటే మన శరీరంలోని కొవ్వు కరుగుతుంది. దీంతో ఆ సొనలో ఉండే ఆయా విటమిన్లు మనకు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. గుడ్డు పచ్చ సొనలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరచడంతోపాటు చర్మాన్ని సురక్షితంగా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. అలాగే విటమిన్ డి వల్ల ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. గుడ్డు పచ్చ సొనలో ఉండే విటమిన్ ఇ పురుషుల్లో ఉండే నపుంసకత్వ సమస్యను పోగొడుతుంది. చర్మాన్ని సంరక్షించడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

**విటమిన్ బి12 కూడా..**

గుడ్డు పచ్చ సొనలో ఉండే విటమిన్ కె గాయాలు అయినప్పుడు తీవ్ర రక్త స్రావం జరగకుండా అరికడుతుంది. రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. అలాగే ఎముకలను సైతం బలంగా ఉంచుతుంది. ఇన్ని ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి కనుక గుడ్డు పచ్చ సొనను కచ్చితంగా తినాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఈ సొనను తింటే విటమిన్ బి12 లభిస్తుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడమే కాక, రక్త కణాలు తయారయ్యేలా చేస్తుంది. గుడ్డు పచ్చ సొనలో విటమిన్లు బి2, బి5, బి6 సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తిని, పోషణను అందివ్వడమే కాదు, రోగాలను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. గుడ్డు పచ్చ సొనలో అధికంగా ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్త హీనతను తగ్గిస్తుంది.

**పురుషుల ఆరోగ్యానికి..**

కోడిగుడ్డు పచ్చ సొనలో ఫాస్ఫరస్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ సొనలో ఉండే సెలీనియం షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. అలాగే జింక్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. పురుషుల్లో వీర్యం ఉత్పత్తి అయ్యేలా చూస్తుంది. ఈ సొనలో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. కాపర్, అయోడిన్ కూడా ఇందులో అధికంగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. గుడ్డు పచ్చ సొనలో ఉండే కోలిన్ మెదడును ఆరోగ్యంగా, యాక్టివ్‌గా ఉంచుతుంది. గర్భిణీల గర్భంలో ఉండే శిశువుల ఎదుగుదలకు సహాయం చేస్తుంది. గుడ్డు పచ్చ సొనలో ఉండే లుటీన్, జియాజాంతిన్‌లు కంటి చూపును మెరుగు పరిచి కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తాయి. ఇలా కోడిగుడ్డులో ఉండే పసుపు పచ్చ సొనను తినడం వల్ల అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు. అయితే ఈ సొనను రోజుకు కేవలం ఒకటి మాత్రమే తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# మీ నాలుక ఉన్న రంగును బట్టి మీకున్న వ్యాధి తెలుసుకోవచ్చా

హెల్త్ న్యూస్ , 10 మే (క్రాంతి న్యూస్ ): ఏదైనా వ్యాధి లేదా చిన్న అనారోగ్య సమస్య వచ్చి డాక్టర్ వద్దకు వెళితే వారు ముందుగా మన నాలుక చూస్తారు. నాలుకను చూస్తే అనేక విషయాలు తెలుస్తాయి. దీంతో వారు మనకు ఉన్న వ్యాధిని నిర్ధారించగలుగుతారు. మనకు ఉన్న లక్షణాలతోపాటు నాలుక రంగు, వైద్య పరీక్షల వివరాలను చూసి డాక్టర్లు మనకు మందులను రాస్తారు. అయితే నాలుక అనేది అనేక విషయాలను తెలియజేస్తుంది. సరిగ్గా అర్థం చేసుకోవాలే కానీ నాలుకను చూసి మనకు ఎలాంటి వ్యాధులు వచ్చాయో మనం కూడా ఇట్టే సులభంగా గుర్తించవచ్చు. మనం తినే పలు రకాల ఆహారాలు లేదా తాగే ద్రవాల కారణంగా నాలుక కొన్ని సార్లు రంగు మారుతుంది. ఇది మామూలే. అయితే నాలుక తరచూ ఒకే రంగులో కనిపిస్తుంటే మాత్రం అనుమానించాల్సిందే. నాలుక వివిధ రకాల రంగుల్లో తరచూ కనిపిస్తుందంటే మనకు పలు వ్యాధులు ఉన్నట్లు అర్థం చేసుకోవాలి. నాలుక రంగును బట్టి మనకు ఉన్న వ్యాధులను ఎలా గుర్తించాలి అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.



**తెలుపు రంగులో..**

ఆరోగ్యవంతమైన వ్యక్తి నాలుక పింక్ రంగులో ఉంటుంది. నాలుకపై ఎలాంటి తెల్లదనం ఉండదు. చాలా స్మూత్‌గా ఎలాంటి గీతలు, మచ్చలు లేకుండా ఉంటుంది. నాలుక ఇలా ఉందంటే మీరు ఆరోగ్యవంతులు అని అర్థం. ఇక నాలుకపై కొందరికి ఎల్లప్పుడూ తెల్లగా ఉంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఫంగస్ ఇన్ఫెక్షన్ ఉంటే నాలుక తెల్లగా మారుతుంది. లుకోప్లేకియా అనే జబ్బుతో బాధపడుతున్నా, ఓరల్ లైకెన్ ప్లేనస్ అనే సమస్య ఉన్నా, నోరు, దంతాలు, చిగుళ్లను సరిగ్గా శుభ్రం చేసుకోకపోయినా, నీళ్లను సరిగ్గా తాగకపోయినా, సిఫిలిస్ అనే వ్యాధి ఉన్నా, షుగర్ లెవల్స్ అధికంగా ఉన్నా నాలుక తెల్లగా మారుతుంది.

**ఎరుపు రంగు..**

విటమిన్ బి12 లేదా ఐరన్ లోపిస్తే అలాంటి వారి నాలుక ఎరుపు రంగులో కనిపిస్తుంది. అలాగే జ్వరం ఉన్నప్పుడు, కవసకి అనే వ్యాధి వస్తే, ఫుడ్ అలర్జీలు లేదా మందుల వల్ల కలిగే అలర్జీల కారణంగా, గ్లాసైటిస్ అనే సమస్య ఉన్నవారిలోనూ నాలుక ఎరుపు రంగులో దర్శనమిస్తుంది. దంతాలు, నోటిని సరిగ్గా శుభ్రం చేసుకోకపోతే కొందరికి నాలుక పసుపు రంగులోనూ కనిపిస్తుంది. అలాగే నోట్లో బ్యాక్టీరియా ఎక్కువగా చేరినా, పచ్చ కామెర్ల వ్యాధి వచ్చినా, పొగాకు నమిలినా, పొగ తాగుతున్నా, పలు రకాల మందులను వాడేవారిలో నాలుక పసుపు రంగులోకి మారుతుంది.

**నలుపు రంగులో ఉంటే..**

కొందరికి నాలుక నలుపు రంగులోనూ ఉంటుంది. బ్యాక్టీరియా అధికంగా వృద్ధి చెందినా, నోటి ఆరోగ్యం సరిగ్గా లేకపోయినా, పొగ తాగుతున్నా అలాంటి వారిలో నలుపు రంగు నాలుక కనిపిస్తుంది. పర్పుల్ లేదా బ్లూ కలర్ లో నాలుక కనిపిస్తుంది అంటే ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నాయని అర్థం చేసుకోవాలి. రక్తానికి సంబంధించిన వ్యాధులు ఉన్నా ఇలాగే జరుతుంది. నాలుక ఈ రంగులో ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. అలాగే గజ్జి, తామర వంటి చర్మ వ్యాధులు ఉన్నవారిలో, జీర్ణ సమస్యలు ఉన్నవారిలో నాలుక గ్రే లేదా తెలుపు రంగులో ఉంటుంది. కనుక నాలుక రంగును బట్టి మనకు ఉండే వ్యాధులను ఇలా నిర్ధారించవచ్చు. అయితే ఇందుకు గాను సొంతంగా వైద్యం చేసుకోకూడదు. కచ్చితంగా డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి.

# మల్బరీ పండ్లతో ఆరోగ్య ప్రయోజనాలు




హెల్త్ న్యూస్ , 10 మే (క్రాంతి న్యూస్ ): మల్బరీలు ఇనుముకి అద్భుతమైన మూలం. ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను నయం చేయడంలో సహాయపడతాయి. ఈ బెర్రీలలోని పాలీఫెనాల్స్ రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇక్కడ ఉండే పొటాషియం వంటి ఖనిజాలు రక్తపోటును తగ్గిస్తాయి. మల్బరీలలో విటమిన్లు ఎ, సి, కె, పొటాషియం పుష్కలంగా ఉంటాయి.మల్బరీ గుండె ఆరోగ్యానికి చాలా మంచిది.మల్బరీలలోని ఆహార ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. విటమిన్ ఎ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ అధికంగా ఉండే మల్బరీలను ఆహారంలో చేర్చుకోవడం జీర్ణక్రియకు మంచిది. ఎముకల ఆరోగ్యానికి మంచిది.మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా తినవచ్చు. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య తగ్గుతుంది.

# ఆస్తమా రోగులు తినకూడని పదార్థాలు



హెల్త్ న్యూస్ , 10 మే (క్రాంతి న్యూస్ ): ఆస్తమా. ఈ శ్వాసకోశ సమస్య పలు ఎలర్జీలతో పాటు కొన్ని రకాల ఆహార పదార్థాలను తిన్నప్పుడు కూడా వచ్చేస్తుంది. ప్రత్యేకించి కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా వుంటే ఆస్తమాను నిరోధించే అవకాశం వుంటుంది. ఐస్, ఐస్ క్రీం, పఫ్స్ మొదలైనవి తింటే శ్వాసనాళాల్లో సమస్య కలిగి చికాకుపెడతాయి.స్పైసీ సాస్‌లు, ఇతర ప్యాక్డ్ ఫుడ్ తింటే ఆస్తమా లక్షణాలను తీవ్రతరం చేస్తాయి.చిప్స్, ఫ్రోజెన్ ఫుడ్, ప్యాకెట్ జ్యూస్ ఆస్తమాను తీవ్రతరం చేస్తాయి.డ్రై ఫ్రూట్స్, ఊరగాయ పచ్చళ్లు అలెర్జీ ప్రతిచర్యలకు కారణం కావచ్చు. కెఫీన్, ఆస్ప్రిన్ కూడా అలెర్జీలకు కారణమవుతాయి.ప్రాసెస్ చేసిన ఆహారాలు కూడా ఆస్తమా సమస్యను తట్టి లేపుతాయి.



# క్రీడలు





## సోషల్ మీడియాలోనే రిటైర్మెంట్.. రోహిత్‌ను ఇలాగే పంపిస్తారా

స్పోర్ట్స్ న్యూస్ ,10 మే (క్రాంతి న్యూస్ ):టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఇటీవలే టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు రోహిత్ తన నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించి అందరికి షాకిచ్చాడు. అయితే భారత జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మను ముందే తొలిగించాలని బీసీసీఐ సెలక్షన్ కమిటీ నిర్ణయించుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించినట్లు ప్రచారం జరుగుతోంది. కాగా రోహిత్ లాంటి అద్భుతమైన కెప్టెన్ సోషల్ మీడియాలో రిటైర్మెంట్ ప్రకటించడం పట్ల భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. రోహిత్‌కు సరైన వీడ్కోలు లభించలేదని తివారీ అభిప్రాయపడ్డాడు.

"రోహిత్ శర్మ అద్భుతమైన కెప్టెన్. కెప్టెన్‌గా అతడి ట్రాక్ రికార్డు చాలా బాగుంది. అతడి సారథ్యంలో భారత్ 12 టెస్టుల్లో విజయం, మూడు మ్యాచ్‌లను డ్రాగా ముగించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా చేర్చాడు. అటువంటి కెప్టెన్‌కు సరైన వీడ్కోలు లభించలేదు.



రోహిత్ శర్మ సోషల్ మీడియాలో కాకుండా మైదానంలో మ్యాచ్ ఆడిన తర్వాత రిటైర్ అయి ఉంటే బాగుండేది. అది అతడికి సరైన వీడ్కోలు అయి ఉండేది. కానీ రోహిత్ విషయంలో అది జరగలేదని" పరోక్షంగా బీసీసీఐపై తివారీ మండిపడ్డాడు.

రోహిత్ తన టెస్ట్ కెరీర్‌లో 67 మ్యాచ్‌లు ఆడి 40.57 సగటుతో 4,301 పరుగులు సాధించారు. ఇందులో 12 సెంచరీలు ఉన్నాయి. 2019లో దక్షిణాఫ్రికాపై సాధించిన 212 పరుగులు అత్యధిక వ్యక్తిగత స్కోరు. కెప్టెన్‌గా 24 టెస్టులకు నాయకత్వం వహించి, 12 విజయాలు, 9 ఓటములు, 3 డ్రాలు నమోదు చేశాడు.

## భారత్‌లో 2027 ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్..!

స్పోర్ట్స్ న్యూస్ ,10 మే (క్రాంతి న్యూస్ ):భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-2027 సైకిల్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ను భారత్‌లోనే పరిశీలిస్తున్నది. డబ్ల్యూటీసీ తొలి ఎడిషన్ ఫైనల్ 2021లో సౌతాంప్టన్‌లో, రెండో ఎడిషన్ ఫైనల్ 2023లో ఓవల్‌లో జరిగింది. 2025 ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ ఈ ఏడాది వచ్చే నెల లార్డ్స్‌లో జరుగనున్నది. గత నెలలో జింబాబ్వేలో జరిగిన ఐసీసీ చీఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్స్ కమిటీలో చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో ఐపీఎల్ చైర్మన్ అరుణ్ దుమాల్ బీసీసీఐ తరఫున పాల్గొన్నారు. భారతదేశం రాబోయే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంటే.. అభిమానులకు గొప్ప అవకాశం అవుతుందని, కానీ భారత్ ఫైనల్ ఆడకపోయినా చాలా మంది ఇతర రెండు అగ్ర జట్ల మధ్య జరిగే మ్యాచ్‌పై ఆసక్తి చూపుతారని భావిస్తున్నారు. భారత్ ఇప్పటి వరకు రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది.



2021లో న్యూజిలాండ్ చేతిలో, 2023లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. భారత జట్టు ఈ ఎడిషన్‌లో 2025 సైకిల్ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. ఇదిలా ఉండగా.. స్వదేశంలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో ఓటమి తర్వాత ప్రపంచ చాంపియన్ షిప్ ఫైనల్ రేసు నుంచి టీమిండియా నిష్క్రమించింది. ఇదిలా ఉండగా.. ఇటీవల భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్‌ల నుంచి రిటైర్ అయ్యాడు. ఈ క్రమంలో టీమిండియా కొత్త కెప్టెన్.. టెస్ట్ ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌లోకి ప్రవేశించనుంది. యువ బ్యాటర్ శుభ్‌మాన్ గిల్ ప్రస్తుతం కెప్టెన్సీ రేసులో ముందున్నాడు. భారత జట్టు ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌తో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌ను మొదలుపెడుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ జూన్ 20 నుంచి లీడ్స్‌లో జరుగుతుంది. భారత్ చివరిసారిగా 2021-22లో ఇంగ్లాండ్‌లో పర్యటించింది. ఆ సమయంలో జట్టు విరాట్ కోహ్లీ నాయకత్వంలో టెస్టులు ఆడింది. ఈ సిరీస్‌లో ఐదో టెస్టుకు బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇక ఈ సిరీస్ 2-2తో డ్రాగా ముగిసింది.

## పాకిస్తాన్‌కు అంత సీన్ లేదు.. త్వరలోనే ఐపీఎల్ మళ్లీ మొదలు: గంగూలీ

స్పోర్ట్స్ న్యూస్ ,10 మే (క్రాంతి న్యూస్ ):ఐపీఎల్-2025 ని వాయిదా వేస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి తీసుకున్న నిర్ణయాన్ని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్వాగతించాడు. దేశ సరిహద్దుల వెంబడి నెలకొన్న యుద్ధ పరిస్థితుల దృష్ట్యా బోర్డు సరిగ్గా స్పందించిందని పేర్కొన్నాడు. అయితే, త్వరలోనే ఈ మెగా టోర్నీ మళ్లీ



మొదలవుతుందని ధీమా వ్యక్తం చేశాడు.

### దాయాది దుశ్చర్యలు

పాకిస్తాన్‌కు ఎక్కువ కాలం పోరాడే శక్తి లేదని.. కాబట్టి త్వరలోనే పరిస్థితులు చక్కబడతాయని గంగూలీ ఈ సందర్భంగా పేర్కొన్నాడు. కాగా పహల్గామ్ ఉగ్రదాడికి బదులు తీర్చుకునేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే.

ఇందులో భాగంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని దాదాపు తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. ఉగ్రవాదులను ఏరివేసే క్రమంలో భారత్ చేపట్టిన ఈ చర్యను దాయాది జీర్ణించుకోలేకపోతోంది. అందుకే అనుచితంగా దాడులకు తెగబడుతోంది.

ఈ క్రమంలో దాయాది పాక్ దుశ్చర్యలకు భారత్ గట్టి సమాధానమిస్తోంది. దీంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారి.. రణరంగాన్ని తలపిస్తోంది. ముఖ్యంగా సరిహద్దుల వెంబడి పాక్ ఎక్కువగా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతూ.. సామాన్యులు, సైనిక స్థావరాలను టార్గెట్ చేస్తోంది. భారత్ ఈ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోంది.

ఈ నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్‌లో ఉన్న ధర్మశాల స్టేడియంలో గురువారం పంజాబ్ కింగ్స్- ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ అర్ధంతరంగా ఆగిపోయింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వారం రోజుల పాటు లీగ్‌ను వాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ శుక్రవారం అధికారికంగా వెల్లడించింది.

### పాకిస్తాన్‌కు అంత సీన్ లేదు

ఈ పరిణామాలపై స్పందించిన బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. "యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ బీసీసీఐ భారత, విదేశీ ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంది.

అయితే, త్వరలోనే లీగ్ మళ్లీ మొదలు కావాలని ఆకాంక్షిద్దాం. ప్రస్తుతం టోర్నీ ప్లే ఆఫ్స్ దశలో ఉంది. ఇలాంటి తరుణంలో ధర్మశాల, చండీగఢ్, ఢిల్లీ, రాజస్తాన్, జైపూర్ వంటి ప్రాంతాలు మినహా.. మిగతా చోట్ల ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం ఉంది.

కాలక్రమేణా పరిస్థితులు చక్కబడతాయనే విశ్వాసం ఉంది. ఎందుకంటే పాకిస్తాన్ ఇలాంటి పరిస్థితులను, ఒత్తిడిని ఎక్కువ కాలం భరించలేదు. ఆ దేశానికి అంతటి సామర్థ్యం లేదు. కాబట్టి బీసీసీఐ కచ్చితంగా ఐపీఎల్-2025ని పూర్తి చేస్తుంది" అని గంగూలీ ధీమా వ్యక్తం చేశాడు.

### సురక్షితంగా ఢిల్లీకి

ఇదిలా ఉంటే.. ధర్మశాలలో మ్యాచ్ రద్దు కాగానే.. బీసీసీఐ పంజాబ్- ఢిల్లీ ఆటగాళ్లను సురక్షితంగా ఢిల్లీకి చేర్చింది. అత్యంత భద్రత నడుమ వందే భారత్ రైలులో ఆటగాళ్లను తరలించింది.

కాగా మార్చి 22న మొదలైన ఐపీఎల్-2025లో ఇప్పటికి 57 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. గుజరాత్ టైటాన్స్, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ రేసులో ముందున్నాయి. మరోవైపు.. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలిమినేట్ అయిపోయాయి. మిగతా మ్యాచ్‌లలో ఢిల్లీ, కోల్‌కతా, లక్నో జట్లు తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి.

## పోరాడి ఓడిన యువ షట్లర్లు.. పతక ఆశలు ఆవిరి..!

స్పోర్ట్స్ న్యూస్ ,10 మే (క్రాంతి న్యూస్ ): తైపీ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత యువ షట్లర్ల పోరాటం ముగిసింది. దాంతో, పతక ఆశలు ఆవిరయ్యాయి. శనివారం జరిగిన సెమీఫైనల్లో ఆయుష్ శెట్టి , ఉన్నాతి హుడా లు ఓటమి పాలయ్యారు. తమ తమ విభాగాల్లో అద్భుత విజయంతో పతకంపై



ఆశలు రేపిన వీళ్లు.. ఊహించని పరాజయంతో టోర్నీ నుంచి నిష్క్రమించారు.

పురుషుల సింగిల్స్‌లో భారత సీనియర్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్‌ను ఇంటికి పంపిన ఆయుశ్.. సెమీస్‌లో స్థానిక ఆటగాడు చౌ థియెన్ జోరు ముందు నిలవలేకపోయాడు. హోరాహోరీగా తలపడిన ఈ యంగ్‌స్టర్ చివరకు 18-21, 17-21తో మ్యాచ్ చేజార్చుకున్నాడు.

మహిళల సింగిల్స్‌లో అసమాన విజయాలతో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లిన ఉన్నాతి కఠినమైన ప్రత్యర్థిని చిత్తు చేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో హుంగ్ యీ టింగ్‌ను ఓడించింది. అయితే.. అదే జోరును సెమీస్‌లో చూపించలేకపోయింది. జపాన్ షట్లర్ తొమొక మియాజకీతో 43 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో 19-21, 11-21తో ఓటమి పాలైంది.

## మేం ఎవరినీ ఇబ్బంది పెట్టం.. మా జోలికి వస్తే వదిలిపెట్టం: రణ్‌వీర్ సింగ్



పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ పెట్టిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. సైనికులకు సెల్యూట్ చేస్తూ దీనిపై స్పందించారు.

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన ఇమేజ్‌ను పంచుకున్న రణ్‌వీర్.. "ఎవరి పనులు వాళ్లు చేసుకునే వారిని మేం ఇబ్బందిపెట్టం. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇబ్బందిపెట్టాలని మా జోలికి వస్తే మాత్రం వదిలిపెట్టం. మన సాయుధ దళాల ధైర్యానికి సెల్యూట్" అని రాసుకొచ్చారు. ఈ ఆపరేషన్‌లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ఆపరేషన్ సిందూర్‌పై టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. చిరంజీవి, అల్లు అర్జున్, ఎన్టీఆర్, అక్షయ్ కుమార్, రితేశ్ దేశ్‌ముఖ్, నిమ్రత్ కౌర్‌లు సైనికుల సేవలను కొనియాడారు. 'మీ వెంటే మేమున్నామని' సోషల్ మీడియాలో పోస్ట్‌లు షేర్ చేశారు.

ఇక మరోవైపు రెండు రోజులుగా జమ్మూకశ్మీర్, పంజాబ్‌లోని ప్రాంతాల్లో పాకిస్థాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. భారత ఆర్మీ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## ఇండియా కోసం నిలబడతా, క్షమాపణలు చెప్పను : సెలీనా జైట్లీ



ఆస్ట్రేలియాలో నివసిస్తున్న బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ, భారత సాయుధ దళాలను, దేశాన్ని పొగుడుతూ చేసిన సోషల్ మీడియా పోస్టులపై కొందరు నెటిజన్ల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ ట్రోల్స్‌కు ఆమె తనదైన శైలిలో ఘాటుగా బదులిచ్చింది. తన దేశం కోసం నిలబడతానని, ఎవరికీ క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేసింది. భారతదేశం, సైనిక బలగాల పట్ల తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేయడంతో, కొందరు ఆమెను లక్ష్యంగా చేసుకుని ట్రోల్ చేయడం ప్రారంభించారు. భారత్‌ను పొగిడితే అన్‌ఫాలో చేస్తామని బెదిరించారు. దీనికి సమాధానంగా సెలీనా ఒక ప్రకటన విడుదల చేశారు.


భారత్ గురించి మాట్లాడితే అన్‌ఫాలో చేస్తామని కొందరు నన్ను బెదిరిస్తున్నారు. అలాంటి వారందరి కోసమే ఈ పోస్ట్. నా దేశం కోసం నిలబడినందుకు నేను ఎప్పటికీ ఎవరికీ క్షమాపణలు చెప్పను" అని సెలీనా తన ప్రకటనలో తేల్చి చెప్పారు. ఉగ్రవాదం పేరుతో అమాయకుల ప్రాణాలను బలిగొంటుంటే తాను మౌనంగా ఉండలేనని ఆమె స్పష్టం చేశారు. "ఎంతోమంది అమాయకుల ప్రాణాలు తీశారు. హింసను సమర్థిస్తూ, దాన్ని ప్రోత్సహించే వారి వైపు నేను ఎప్పుడూ నిలబడను" అని ఆమె కుండబద్దలు కొట్టారు.

భారత్‌పై తనకున్న ప్రేమ ఇతరులను బాధించినా, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాను చేసే వ్యాఖ్యలు వినలేకపోయినా, సోషల్ మీడియాలో తనను అనుసరించడం మానేయవచ్చని సెలీనా సూటిగా చెప్పారు. "నేను శాంతి కోసం మాట్లాడతాను. సత్యం కోసం నిలబడతాను. ఎప్పుడూ నా సైనికుల వెంటే ఉంటాను. ఎందుకంటే నా సైనికులు పేరు, మతం అడగకుండానే రక్షిస్తారు. మీ అందరి ట్రోల్స్, బెదిరింపులు నేను గమనిస్తూనే ఉన్నాను. నేను ఇలాంటి వారిని క్షమించను. జైహింద్" అంటూ ఆమె తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా వ్యక్తం చేశారు. గతంలో 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ఆమె ప్రస్తావించారు.

## తెరపైకి వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబో.!

ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్నాడు నటుడు విక్టరీ వెంకటేశ్. ఈ చిత్రం దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి వెంకీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా అనంతరం తన తదుపరి సినిమా విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు వెంకీ. ఇప్పటికే పలు కథలు విన్న ఆయన, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో కలిసి పనిచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్





వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. చాలా కాలంగా ఈ ప్రాజెక్ట్ గురించి చర్చలు జరుగుతుండగా, తాజాగా ఇది ఖరారైనట్లు సమాచారం.

ప్రస్తుతం దర్శకుడు త్రివిక్రమ్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారు. ఇటీవలే వెంకటేశ్‌తో కలిసి కథా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్న ప్రకారం జరిగితే, ఈ ప్రాజెక్ట్ ఈ ఏడాది చివరిలో సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ప్రముఖ నిర్మాత ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## నాన్నకు చోటిస్తే భయం ఉండదు



రామ్ నీ మనసులో భయానికి చోటిస్తే ఈ నాన్న ఉండడు.. నాన్నకు చోటిస్తే భయం ఉండదు అంటూ తన కుమారుడికి చెప్తున్నాడు ఓ తండ్రి. మరి ఈ తండ్రీకొడుకుల కథేంటో తెలుసుకోవాలంటే 'అనగనగా' సినిమా చూడాల్సిందే. సుమంత్, కాజల్ చౌదరి, విహార్ష్ ప్రధాన పాత్రలు పోషించారు. సన్నీ సంజయ్ దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ సినిమా ట్రైలర్‌ను హీరో నాగచైతన్య సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేశారు. క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 15న ఈటీవీ విన్‌లో విడుదల కానుంది.

## ఇకపై అలాంటి పాత్రల్లోనే!

అన్యాయాన్ని ఎదిరించే న్యాయవాదిగా 'కేసరి ఛాప్టర్ 2' సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కథానాయిక అనన్యపాండే. ఇప్పుడామె సవాలుతో కూడిన పాత్రల్లో నటించాలంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనన్య తన కథల ఎంపిక గురించిన పలు విషయాలను పంచుకుంది. "బ్యాడ్ న్యూజ్', 'కాల్ మీ బే'లాంటి సినిమాల్లో ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలన్నీ కామెడీ నేపథ్యంలో రూపొందినవే. గ్లామరస్ పాత్రల్లో నటిస్తే మంచి అనుభూతి వస్తుంది అనుకున్నా.. కానీ 'కేసరి ఛాప్టర్ 2' చేసిన తర్వాతే తెలిసింది. సవాలుతో కూడిన పాత్రల్లో నటిస్తే వచ్చే ఆ అనుభూతి వేరు. ఇప్పుడు నేను ఆ అనుభూతిని రుచి చూశాను. ఇకపై అలాంటి శక్తిమంతమైన పాత్రల్లో నటించాలి అనుకుంటున్నా"అంటూ చెప్పుకొచ్చిందామె.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com